

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 201 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 17, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో కిరికిరి



ఇందిరమ్మ ఇండ్ల లిస్టులలో గందరగోళం

లబ్ధిదారులను ఇబ్బంది పెడుతూ మొండితనాన్ని ప్రదర్శిస్తున్న అధికారులు

మార్గదర్శకాల మాటేమో గాని లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారు

ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా రెండు లక్షల 50 వేలు ముందుగా ఇస్తేనే ఇల్లు నిర్మిస్తాం మేస్త్రీల గోలేంది

అధికారుల తీరు అహంకారాన్ని బలపరుస్తుంది

మా ఇండ్ల జాడెక్కడంటూ సామాన్యులు వెక్కి వెక్కి బాధపడుతున్నారు

గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నమోదు చేయాల్సిన లిస్టులను బీరువాలలోని దాసుకుంటున్నారు

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గట్టి ఆంక్షలు విధించినప్పటికి దళారీ దందా పోతలేదాయె...

గ్రామ స్థాయి అధికారులు లిస్టులను గొప్పంగా ఉంచడం వ్యాపారాల కోసమేఅని సామాన్య లబ్ది దారులు బాధపాడుతున్నారు

అయ్యా సీఎం సర్ మా గోడు వినడంటూ మొరపెట్టుకున్నారు

కఠిన తరానికి విరుద్ధంగా కొనసాగుతున్న దళారీ దందాను నాశనము చేయాలనీ వేడుకుంటున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వచేయూత అభినందనీయమని డాక్టర్ బరిగెల శివ ప్రశంసించారు.ఇండ్లు లేని పేద ప్రజలను ఆదుకోవడం కోసం గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేయుచున్న కృషి మరువలేనిదన్నారు.ఇల్లు లేక ఇబ్బంది పడుతూ ఆర్థికపరమైన లోటుతో బాధలు పడుతున్న పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు అర్హులను చేస్తూ మొదటి జాబితాలో రాష్ట్రవ్యాప్తంగా పేర్లను ప్రకటించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టకాలంలో ,లోటు బడ్జెట్లో ఒక రకంగా చెప్పాలంటే అద్భుతమైన సాహసాన్ని,సామాన్య ప్రజలకు ఉపయోగకరమైన సంక్షేమాన్ని బలపరిచే విధంగా ఉందని చెప్పాలన్నారు.ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం అందిస్తూ ఇల్లు నిర్మించాలని

- మిగతా 2లో..




## చచ్చినా పట్టించుకోం...

లం.. పోషంచనిది నీకెందుకు కడుపు అంటూ.. దుర్భాష లాడుతున్నారు

గర్భిణీ స్త్రీలపై సిబ్బంది క్రూరత్వం

కోఠి మెటర్నిటీ ఆసుపత్రిలో అర్హత లేని సిబ్బంది ప్రవర్తన

పట్టించుకొని వైద్య అధికారులు

2


## నేటినుంచే రైతుభరోసా అందచేత

రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు

సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

7



## ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో

ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం

నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం

తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్

3





2

## నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ చైర్మన్

మంత్రి వాకాటి శ్రీహరి నియామకం సామాజిక న్యాయం

పశుసంవర్ధక,పాల ఉత్పత్తుల మత్స్యశాఖల అభివృద్ధికి ద

ఇకపై డోకా లేదు

క్రీడలకు పెట్టింది పేరుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

మంత్రిత్వ శాఖకు సంపూర్ణ న్యాయం చేయగల నాయకుడు

వాకాటి శ్రీహరి : డాక్టర్ బరిగెల శివ

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో కిరికిరి

మొదటి పేజీ తరువాయి

క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం ఎంతో ఉన్నతమైనది అయినప్పటికీ గ్రామస్థాయి వార్డు మెంబర్ స్థాయి డివిజన్ స్థాయిలలో లబ్ధిదారుల కోసం కట్టిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పట్ల ఆయా కాలనీలలో ఉంటున్న మేస్త్రీల సంఘాలుగా ఏర్పడి మూకుమ్మడిగా పేదలపై దాడి చేస్తున్నారన్నారు.ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో సంబంధం లేకుండా ముందస్తుగా రెండున్నర లక్షలు చెల్లిస్తేనే ఇండ్లు నిర్మిస్తామని మొండికేసి కూర్చోవడమే కాకుండా వేరే వాళ్ళను కట్టనివ్వకుండా అడ్డుపడుతూ ప్రభుత్వాన్ని క్షేత్రస్థాయిలో బదునాం చేస్తున్నారన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా కొనసాగుతుండడం గ్రామస్థాయి సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టి వ్యాపారాలు చేసుకునే క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టులను అధికారులు గొప్యంగా ఉంచుతుండడం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు జిర్ణించుకోలేకపోతున్నారన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారతదేశ ప్రణాళికలను,భారత దేశ సంస్కరణలను నిర్మించిన రూపకర్తగా వెలుగొంది భారతదేశ అభివృద్ధి కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని కొనియాడారు.అలాంటి మహా మహిళా నేత పేరు మీద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ప్రతిష్టాత్మక నిర్ణయంగా భావించాలన్నారు.మొదటినుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఇరువురు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ శాసనసభ్యులు క్యాబినెట్ మంత్రులతో పలు సమావేశాలు నిర్వహించి లక్షల కొద్ది ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పటికిని నేరుగా పేద ప్రజలకే చెందాలని ఏలాంటి అవకతవకలకు,అక్రమాలకు ఆస్కారం లేకుండా అధికారులను ఆయత్తపరిచిన తీరు అద్భుతంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల వారిగా అర్బన్ ప్రాంత పరిధిలో డివిజన్ల వారీగా వార్డు నెంబర్ల వారిగా లక్షల సంఖ్యల్లో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను విడుదల చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రభుత్వ ప్రతిష్టను నిరూపించుకోవడం కోసం కటోరమైన కష్టాన్ని కొనసాగిస్తుందన్నారు.పార్టీలకు అతీతంగా విడుదల చేయబడిన అర్హుల జాబితా లిస్టును అధికారులు ఎప్పటికప్పుడు గోప్యంగా ఉంచుతూ స్థానికంగా బలపడిన చోటమోటా ప్రజాప్రతినిధులతో వ్యాపారాలు కొనసాగించుకునేందుకు అవసరమైన రీతులుగా గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు అర్బన్ కార్యాలయాలలో లిస్టుల పేర్లను గొప్యాంగా ఉంచుతూ పలు విదాల రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలను ఎమ్మార్వో స్థాయిలాంటి అధికారులతో విచారణ చేపించాల్సిన ప్రభుత్వం అనధికార హెూదాలో ప్రజా ప్రతినిధుల అనుకూల నాయకులకు కట్టబెట్టడం వల్ల ఎక్కువ శాతం లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని భావించనైనయినదన్నారు. రాజకీయ నాయకులకు ఇన్నేసి సంఖ్యల రూపంలో ఇండ్ల మంజూరుకు అర్హత జాబితాను సిద్ధపరచమని చెప్పాక నాయకుల వ్యాపారం పెరిగిపోయి వేల కొలది,ఒక ఇంటి చొప్పున లక్ష రూపాయల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడం వల్ల స్థానిక సామాన్య లబ్ధిదారులైన ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటూ నెత్తినోరు మొత్తుకుంటున్నారన్నారు.పైగా ఇండ్ల నిర్మాణం చేపట్టే మేస్త్రీలు ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబ్బుతో సంబంధం లేకుండా ముందస్తుగా రెండు లక్షల 50 వేల రూపాయలు అడ్వాన్సుగా చెల్లిస్తేనే నిర్మాణాలు ప్రారంభిస్తామని లబ్ధిదారులను ఘోరాతి ఘోరంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.అడ్వాన్స్ డబ్బులు చెల్లించకుంటే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆపేస్తామని లబ్ధిదారులను బెదిరిస్తూ ఉండడమే కాకుండా వేరే వాళ్లను కట్టనివ్వకుండా అడ్డుపడుతూ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.చోటా మోటా నాయకులకు స్థానిక అధికారుల అండదండలు ఉండడంతో లబ్ధిదారులు అర్హుల జాబితాలలో వాళ్ల వాళ్ల పేర్లు తొలగిస్తారేమోనని భయాందోళన చెందుతూ ఒంటిమీదున్న బంగారాలను సైతం కుదువ పెట్టుకుని లంచాల రూపంలో డబ్బులు ఇస్తున్నారన్నారు. ఒకవైపు 119 నియోజకవర్గాలలో ప్రజా ప్రతినిధులు కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తూ పత్రికాముఖంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లబ్ధిదారులకు అన్యాయం చేసినట్లయితే ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లయితే కఠినాతి కఠినంగా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ సోషల్ మీడియాలో మాధ్యమాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం వసూళ్లకు పాల్పడిన డబ్బుల పంపకాలలో వ్యత్యాసాలు ఏర్పడగా పలుచోట్ల ఘర్షణ వాతావరణాలు నెలకొల్పబడుతూ కొట్టుకుంటున్న సంఘటనలు విపరీతంగా చూస్తున్నామన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు లేని పేద ప్రజలకు చెందాలని తీసుకున్న నిర్ణయం నాభూతో భవిష్యత్తులా ఉన్నప్పటికీ పార్టీలు మారిన బుడుబుక్కల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజల రక్తాన్ని పైసలవసూళ్ల రూపంలో జలగల్లా తాగుతున్నారన్నారు.గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకాలలో జరిగిన అక్రమ వసూల్ దందాకు పూర్తి భిన్నంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో కూడా అదే పద్ధతి సాగుతుండడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎనలేని చెడు పేరును తెచ్చిపెట్టనున్నదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోని అక్రమ జాబితాల లిస్టులను సిద్ధపరిచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న దళారీలపై కఠినమైన చర్యలు తీసుకుని బాధ్యతలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పోలీస్ ఉన్నత అధికారులకు అప్పగించి సామాన్యులకు,మొదటి వరుస జాబితాలో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఆరు గ్యారంటీల అమలను కొనసాగించే క్రమంలో ఇందిరమ్మ నిర్మాణం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు ఎక్కడాచోటు లేకుండా నిర్మించుట కొరకు ప్రయాస పడగలిగినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు తిరుగులేని ఆదరణ లభించే ఆస్కారం పుష్కలంగా ఉందన్నారు. పేద ప్రజలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నిర్ణయించిన సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తూనే మరోపక్క ఉచిత ఇసుకను లబ్ధిదారులకు సహాయం చేస్తామని ప్రకటించడం మహా అద్భుతంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అడుగడుగున కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ నిర్మాణం ,కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం కీర్తి ప్రతిష్టలు దాగి ఉండడంతోపాటు పేదలకు సహాయం చేసామని గర్వంగా చెప్పుకునే ఆస్కారం ఉండడాన్ని ఎవరు మర్చిపోకూడదన్నారు. లబ్ధిదారుల జాబితాలను గోప్యంగా ఉంచుతూ అక్రమ పైసల వసూళ్లకు తెరలేపుతున్న అధికారుల పట్ల కఠినమైన చర్యలు చేపట్టాలని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదలకు అండగా నిలుస్తుందనే భావనను బలపరిచి లబ్ధిదారులకు మరింత చేరువయ్యే విధంగా ప్రభుత్వ స్థాయిలో కఠినమైన ఆంక్షలను విధిస్తూ తగు చర్యలు చేపట్టాలని పేద ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినారు.

# నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ చైర్మన్





**మంత్రి వాకాటి శ్రీహరి నియామకం సామాజిక న్యాయం**
**పశుసంవర్ధక,పాల ఉత్పత్తుల మత్స్యశాఖల అభివృద్ధికి ఇకపై డోకా లేదు**
**క్రీడలకు పెట్టింది పేరుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది**
**మంత్రిత్వ శాఖకు సంపూర్ణ న్యాయం చేయగల నాయకుడు వాకాటి శ్రీహరి**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సమర్థవంతమైన నాయకత్వాన్ని బలపరచడం కోసం సామాజిక న్యాయం చేయడానికి క్యాబినెట్లో మంత్రివర్గ చోటు దక్కించుకున్న వాకాటి శ్రీహరి తనకు కేటాయించబడిన శాఖలకు సంపూర్ణంగా న్యాయం చేయగలరని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ బలమైన విశ్వాసాన్ని తెలియజేశారు.సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన మంత్రి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఆత్మీయ పలకరింపుతో ఒకరికొకరు మనోభావాలు పంచుకున్నారు.వాకాటి శ్రీహరి మంత్రిగా తనకు కేటాయించబడిన శాఖ పశుసంవర్ధక, పాలఉత్పత్తుల అభివృద్ధి మత్స్యశాఖ క్రీడలు యువజన సేవల శాఖలను మంత్రికి కేటాయించడం శుభ పరిణామన్నారు.బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా పట్టు ఉన్నందునే మంత్రి పదవిలో చోటు దక్కించుకున్నట్లుగా అభివర్ణించారు.మృదుస్వభావి పేదలకు ఆత్మీయ బంధువునిగా సేవ చేయగల మంత్రి ప్రజాసేవలో మంచి పేరు ఘడిస్తూ సేవా పరంగా తనకు తిరుగులేకుండా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుతూ ప్రజాసేవకు కట్టుబడిన మంత్రి మరెన్నో పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.మంత్రి చేయుచున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని జై భీమ్ సంస్థ అధినేతగా ఎప్పుడూ గౌరవిస్తూ ప్రజలకు చేరడంలో తగినంత ప్రాధాన్యతనిస్తూ సహకరిస్తామని డాక్టర్ బరిగెల శివ హామీ ఇచ్చారు.

# బాధితులకు అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్**



**వరంగల్ (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఉర్సుకు చెందిన కోలేపాక కుమారస్వామి గత వారం వరంగల్ బైపాస్ రోడ్డు లో తన భూమి ని కబ్జా చేసారని ఎక్కడికి వెళ్లిన తనకి న్యాయం జరగలేదని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోగ ఈరోజు ఉదయం మరణించారాని వార్త విన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఎస్ సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ వెంటనే స్పందించి మరణించిన కుమారస్వామి కుటుంబ సభ్యులు,బంధువులు తో కలిసి వరంగల్ ఖమ్మం హైవే,ఆర్టీఓ సర్కిల్ వద్దా ధర్నా చెయ్యగ, ఒక దళిత వ్యక్తి దళితుడనే ఒక కుల వివక్ష తో అగ్రవర్ణాల అనే ఒక అహంకారం తో ఈ రోజు ప్రభుత్వ అధికారుల వల్ల,అగ్రకులస్థుల అండదండలతో రెచ్చిపోయి విచ్చలవిడిగా కబ్జాలు చేసినందుకు ఈ రోజు ఓ నిండు ప్రాణం బలైపోయిందని చెప్పుకొచ్చారు,కుమారస్వామి చావుకి కారణమైన(బండి కుమారస్వామి,రంజిత్ రెడ్డి, తాళ్ల మల్లేశం )అగ్రవర్ణాల భూ కబ్జా దారులను వారికీ సహకరించిన ఏ ఒక్కరిని విడిచిపెట్టేది లేదని ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చేస్తానని కోలేపాక కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడ్తానని ఒక దళితునిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగ ఆ కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు.అనంతరం వారి స్వగృహం నందు కుమారస్వామి మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు కుసుమ సతీష్, బన్న ప్రభాకర్,మార్టిన్ లూథర్, మాదాసు రాజు, సురేష్ ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చచ్చినా పట్టించుకోం...

**లం.. పోషంచనిది నీకెందుకు కడుపు అంటూ.. దుర్భాష లాడుతున్నారు**
**గర్భిణీ స్త్రీలపై సిబ్బంది క్రూరత్వం**
**కోఠి మెటర్నిటీ ఆసుపత్రిలో అర్హత లేని సిబ్బంది ప్రవర్తన**
**పట్టించుకోని వైద్య అధికారులు**

**హైదరాబాద్, (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ ప్రసూతి ఆసుపత్రి కోఠి అర్హతలేని వైద్య సిబ్బందితో ఇష్టం వచ్చినట్టు గర్భిణీలను దోషిస్తున్న సంఘటన కలకలం రేపుతోంది. గట్టిగా మాట్లాడితే కడుపు తీసేస్తారేమో అని గర్భిణీలు భయపడుతూ పట్టించుకోకుండా ఉంటున్నారు.మమ్మల్ని ఎవరూ ఏం చేస్తారు లే..అని అమ్మ లాగ చూడాల్సిన డాక్టర్ కింద ఉండే సిబ్బందే దుర్భాషలాడుతూ హిస్తున్నారు.ప్రశ్నిస్తే ఎందే చూపించుకుంటావా లేదా అంటూ బయపట్టిస్తున్నారు.

**వచ్చేదంతా పేద గర్భిణీలే...**

ప్రైవేట్ లు ప్రసవం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని గ్రామీణ ప్రాంత మహిళలే ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారు. అందులో హైదరాబాద్ నడి బొడ్డులో ఉన్న కోటీలో అన్ని సౌకర్యాలు ఉంటాయని భావించి పేద మహిళలు వస్తే...క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. రోజు ఓపీకి 5000 మంది కోరీ మెటర్నిటీ ఆసుపత్రికి రోజు 5000 మంది గర్భిణీలు చెక్ అప్ కోసం గ్రామీణ ప్రాంతాల నుండి. వేకువ కాకముందే బయలు దేరి,ఉదయం 5గంటల వరకు లైన్ లో నిలబడి అసిస్టెంట్ లు వచ్చి రాసుకునే వరకు 10 గంటల వేచి ఉంటారు.ఎంత టైమ్ అయినా ఓపిక పట్టి చెక్ అప్ లు చేయించుకుంటారు.కానీ వారికి ప్రభుత్వ ఆసుపత్రులలో చెక్ అప్ సరిగ్గా దోషణలతోనే అందుతుంది.పిల్లల్ని మోయడానికి చేతకాదు నీకెందుకు పిల్లలు ఏం చేస్తావే అంటూ... చెత్త భాషలో తిడుతుంటారు..

**రోజు కొత్త టెస్ట్లు..**

అర్హత లేని సిబ్బందితో,చదువు రాని వాళ్ళని పెట్టి డాక్టర్ స్థానంలో చెకప్ లు చేపిస్తున్నారు.నెలలు నిండిన అమ్మాయిలని తిడుతూ వేధిస్తున్నారు..

**పట్టించుకొని అధికారులు.:**

కోఠి మెటర్నిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో చెక్ అప్ కోసం ఓపీ కి వచ్చే పేద గర్భిణీలు దూషిస్తూ..తిడుతున్న అధికారులు ఏం పట్టనట్టు ఉన్నారు.మాకు టైమ్ అయిపోయింది అంటూ ఆపరేషన్ మధ్యలో ఆపేసే రకంగా తయారైంది. ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవండి..అధికారులు అప్రత్తం అవ్వండి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ని చెప్పలేని గోసలు చాలా ఏళ్లకు కడుపు అయింది తీస్తారని భయంతో మాట్లాడని భాదితులు.

# ఇరాన్‌పై అణుదాడికి ఇజ్రాయెల్ కుట్ర

**టెహ్రాన్,జూన్16(జై భీమ్ న్యూస్):**

ఇజ్రాయెల్–ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీా ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు.

## సంపాదకీయం

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

## ఇరాన్ దాడుల్లో ధ్వంసమైన యూఎస్ ఎంబసీ

**టెలిఅవివ్ యూస్ కార్యాలయం మూసివేత**

**టెల్ అవివ్,జూన్16(జై భీమ్ న్యూస్):**

ఇరాన్ ఆదివారంనాడు జరిపిన క్షిపణి దాడుల్లో టెల్ అవివ్ లోని అమెరికా రాయబార కార్యాలయం భవంతి దెబ్బతినడంతో తాత్కాలికంగా మూసివేశారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారి మైక్ మకబి సోమవారంనాడు ధ్రువీకరించారు. ఈ దాడిలో యూఎస్ దౌత్య సిబ్బంది మృతి చెందడం కానీ, గాయపడటం కానీ జరగలేదు. అయితే, పేలుడు ధాటికి యూఎస్ ఎంబసీ భవంతి దెబ్బతినట్టు సోషల్ వీడియోలో పోస్ట్ చేసిన వీడియోల్లో కనిపిస్తోంది. ఎంబసీ బ్రాంచ్ సమీపంలో ఇరాన్ క్షిపణి దాడితో స్వల్పమైన డ్యామేజ్ జరిగిందని, సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా సోమవారంనాడు కార్యాలయానికి మూసివేశామని మకబి తెలిపారు. కాగా, భవంతి సమీపంలో క్షిపణి దాడితో యూఎస్ కార్యాలయ భవంతి విండో గ్లాసులు దెబ్బతిన్నాయి. ఎమ్జర్జెన్సీ ప్రోటాకాల్‌కు అనుగుణంగా ఎంబసీ సిబ్బందిని సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు కోరారు.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు





**ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో**
**ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం**
**నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం**
**తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్**

**హైదరాబాద్,జూన్16(జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేదు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తిప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే..ఫ్రోల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. నాకు దక్కనిది ఎవరికీ దక్కద్దు అన్నట్టు.. నాకు జరిగింది నీకు జరగాలి అన్నట్లుగా జైలులో పెట్టాలన్నదే షోకు. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు ఇప్పటికే.. వస్తే పెడితే జైలులో పెట్టుకొమ్మని చెప్పాను. పదిహేను రోజులు రెస్ట్ తీసుకొని వస్తానని చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా.. తప్పు చేయలేదు.. తలదించుకునే పని ఎంతమాత్రం చేయలేదు. తెలంగాణ ప్రతిష్టను పెంచే పని చేశాం. తెలంగాణ ప్రతిష్టను ఆకాశం స్థాయికి తీసుకెళ్లాం తప్పా తప్పు చేయలేదు. అది కాళేశ్వరం ప్రాజెక్టు కావొచ్చు.. ఫార్ములా ఈ కావొచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.

## వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే

# కెటిఆర్‌పై కేసులు

**కెటిఆర్ ఓ వ్యక్తి కాదు...ప్రజల పక్షాన శక్తి**
**18 నెలల్లో 14 కేసులు పెట్టిన ఘనత రేవంత్‌ది**
**కెటిఆర్‌పై కేసులపై మండిపడ్డ హరీష్ రావు**
**స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన హరీష్**

**హైదరాబాద్,జూన్16(జై భీమ్ న్యూస్):**

రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు పెట్టారని ఆరోపించారు. కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని.. మాట తప్పినందుకు రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టాలన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పిన నిన్ను ఏం చేయాలి రేవంత్ రెడ్డి అని నిలదీశారు. కేటీఆర్ ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా.. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే తన శక్తియుక్తులను ఉపయోగించి హైదరాబాద్‌కు ఫార్ములా-ఈ రేసును తీసుకువచ్చారన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఏ రాష్ట్రం కూడా అందాల పోటీలు నిర్వహించమని తేల్చిచెబితే.. తెలంగాణలో నిర్వహించి ఈ దేశ పరువు, రాష్ట్ర పరువు తీశాడని విమర్శించారు. అందరూ కావాలన్న ఈ కార్ రేసింగ్‌ను తెచ్చి రాష్ట్ర గౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. ఎవరూ ముందుకు రాని అందాల పోటీలు నిర్వహించి పరువు తీసింది రేవంత్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి కాబట్టి కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో తుమ్మినా, దగ్గినా కేసులు పెడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కమీషన్లను ఎత్తిచూపితే కేసులు, లఘుచర్ల రైతులకు బేడీలేస్తే కేసులు, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని.. లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల అండ ఉన్న కేటీఆర్‌ని ముట్టుకుంటే భస్మం అయిపోతారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా బేగంపేట సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైరల్ ఫీవర్ వలన ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో హరీష్ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ భవన్‌లోనే ఉన్నారు. అక్కడే అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు.

## ఖొమేనీ హత్యకు యత్నాలు

**బంకర్‌కు తరలించిన ఇరాన్ అధికారులు**

**టెహ్రాన్,జూన్16(జై భీమ్ న్యూస్):**

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మరింత ముదురుతున్నది. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దేశాలు దాడులు ప్రతిదాడులకు పాల్పడుతున్నాయి. ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. దీంతో టెహ్రాన్ సైన్యానికి చెందిన అత్యున్నత అధికారుల తోపాటు పదుల సంఖ్యలో అణు శాస్త్రవేత్తలు మృతిచెందారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని కూడా లక్ష్యంగా చేసుకొని ఐడీఎఫ్ దళాలు దాడులు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వారు ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్‌గ్రౌండ్ బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇక ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ కూడా అదేరీతిలో ప్రతిస్పదిస్తున్నది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్నది. ఈ బాలిస్టిక్ క్షిపణుల దాడిని ఇజ్రాయెల్ గొప్పగా చెప్పుకునే ఐరన్ డోమ్ కూడా అడ్డుకోలేకపోయింది. శత్రుదుర్భేధ్య రక్షణ వ్యవస్థగా చెప్పుకునే దానిని ఇరాన్ క్షిపణులు చీల్చుకుంటూ వెళ్లి ఇజ్రాయెల్ భూభాగంలో పడుతున్నాయి. దీంతో ప్రధాన నగరాలైన టెల్ అవీవ్, జెరూసలెంలో భారీ నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఇరాన్ క్షిపణి దాడులతో జెరూసలెంలో సరైన్ మోతలు వినిపించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. అదేవిధంగా జెరూసలెం, టెల్ అవీవ్ మీదుగా క్షిపణులు దూసుకొచ్చాయని వెల్లడించింది. వాటిలో కొన్ని క్షిపణులను మధ్యలోనే తాము కూల్చివేశామని పేర్కొంది. సౌత్‌వెస్ట్ రీజియన్‌లో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశామని ప్రకటించింది. అయితే హైఫా పట్టణంలో భారీగా మంటలు ఎగసిపడటం కనిపించిందని అంతర్జాతీయ మీడియా ఆర్టీ ఇంర్నేషనల్ వెల్లడించింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని తెలిపింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నట్టు మీడియా కథనాలు వెలువరించాయి. తమ తదుపరి లక్ష్యంగా ఆయన మారవచ్చునని ఒక సీనియర్ అధికారి వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. ఇరాన్ స్వచ్ఛందంగా తన అణు కార్యక్రమాన్ని తొలగించుకునే వరకు లేదా దానిని ఇరాన్ పునర్‌నిర్మించుకోవడం అసాధ్యంగా మారినప్పుడు మాత్రమే ఈ సంక్షోభానికి తెర పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హత్య చేయాలనే ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వీటో చేశారని ఇద్దరు అమెరికా అధికారులు తెలిపారు. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ప్రశ్నించగా తాను దానిలోకి వెళ్లబోవడం లేదని తెలిపారు. ఇరాన్‌పై దాడుల గురించి అమెరికాకు ముందస్తు సమాచారం అందజేసినట్టు ఆయన తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ తనిఖీ

**పాఠశాల పేరుతో గల నోట్ పుస్తకాల విక్రయం**
**కమర్షియల్ బిల్డింగ్ కు స్కూల్ బిల్డింగ్ అనుమతి ఎలా వచ్చిందో అర్థం కాని పరిస్థితి**
**ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్**
**కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల అనుమతి ఎలా?**
**ప్లాట్ ను చూపించి ఆట స్థలం అని చెప్పిన వైనం, కనీస వసతులు లేని ఆట స్థలం**
**ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడానికి గల కారణమేమిటో..!**
**ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్**




**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోనీ నారాయణ పాఠశాల లో విద్యార్థులా దగ్గర మాట్లాడిన ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు ఇక్కడే కొనాలి అని ఒత్తిడి చేస్తున్నారు అని అన్నారు. మరియు పాఠశాలలోనే యూనిఫామ్ కూడా అమ్ముతున్నారు. దీని వలన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కాబట్టి విద్యా అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాల ఒక కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల నడపడానికి అనుమతి ఎలా ఇచ్చారో విద్యా అధికారులు చెప్పాలి. ఆ బిల్డింగ్ పైన చూసినట్లయితే కమర్షియల్ బిల్డింగ్ అని రాసుంది మరి అధికారులు అనుమతి ఎలా ఇచ్చారు అన్నది అర్థం కాని పరిస్థితి. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, మరియు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, మరియు నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి.

**నోట్‌బుక్స్ ఖర్చు – ఒక ఆందోళన**

ప్రైవేట్ పాఠశాల తరచూ విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, మరియు ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్‌బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక సాధారణ నోట్‌బుక్ మార్కెట్‌లో రూ.50 ఉంటే, స్కూల్ అందించే నోట్‌బుక్ రూ.100 లేదా అంతకంటే ఎక్కువ ధరకు అమ్మబడుతుంది. ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదండ్రులకు అనవసర ఖర్చును తప్పనిసరి చేస్తుంది. కనీస ఆట స్థలం లేని నారాయణ పాఠశాల ఏదో చిన్న ప్లాట్ లో ఉంటూ దీన్ని ఆట స్థలం అని చెప్పడం జరిగింది. మరి దీనికి అధికారులు ఎలా స్పందించారో అర్థం కాని తీరు. పాఠశాలలో ఏదో చిన్నచిన్న బాత్రూంలో తప్ప ఒక పాఠశాల ఉండవలసిన బాత్రూంలు మాత్రమే ఇక్కడ లేవు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివశంకర్, వినయ్, అశోక్, తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఈఓ నిర్వాకం తలదించుకున్న విద్యా వ్యవస్థ

**లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డీఈఓ**




**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

లంచం తీసుకుంటూ డీఈఓ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఈ సంఘటన ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. డీఈఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుని వద్ద లంచం తీసుకుంటుండగా జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణినితో పాటు కార్యాలయ ఉద్యోగి దిలీప్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కన్నాయిగూడెం మండలానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత సంవత్సరం అనారోగ్యం కారణంగా సెలవు తీసుకున్నాడు. సెలవు తీసుకున్న అనంతరం విధుల్లో చేరిన ఉపాధ్యాయుడు సెలవు దినాలలో వేతనం బిల్లును మంజూరు చేయాలని డీఈఓను కోరడంతో రూ.25వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓతో పాటు కార్యాలయ ఉద్యోగికి రూ.20 వేలను ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు.

## బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ బ్యాగ్ ల పంపిణీ





**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేశారు. విద్యను ప్రోత్సహించే దిశగా చేస్తున్న ఈ సేవాకార్యక్రమానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం హసన్ పర్తి వాస్తవ్యులు పార్థసారథి కుమార్తె 6వ జూనియర్ యూ/17 బాయ్స్ %ఁ% గర్ల్స్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ %-% 2025 ఆర్గనైస్డ్ బై నిజామాబాద్ అమాటేరే బాక్సింగ్ అసోసియేషన్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్న ఎస్. తనుశ్రీ, హన్మకొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ తన ప్రతిభను చాటుకుంది. ఈ గౌరవానికి తనకు అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని అభినందనలు తెలియజేశారు.

## ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం నిర్ణయం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కళ్యాణ లక్ష్మీతో పాటు రూ. లక్ష వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని నిర్ణయించినట్లు ఉత్తర్వులు విడుదల చేసింది. వివాహం చేసుకున్న జంటలో ఒకరు దివ్యా%శీ%గులు, మరొకరు సాధారణ వ్యక్తి అయితే కళ్యాణ లక్ష్మీ తో పాటు ప్రత్యేక ప్రోత్సాహకం రూ. లక్ష గతంలో ప్రబుత్వం మంజూరు చేసేది. ఇక నుండి వివాహం చేసుకున్న జంటలో ఇద్దరు దివ్యా%శీ%గులైన, ఒకరు దివ్యా%శీ%గులు, మరొకరు సకలాంగులైన ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకం కింద రూ. లక్ష మంజూరు చేస్తుంది. ఈ పథకం కింద లబ్ది పొందేందుకు వధూవరులిద్దరు దివ్యా%శీ%గులై వారికి ప్రభుత్వం జారీ చేసిన దివ్యా%శీ%గుల ధృవీకరణ పత్రం ఉండాలి. వదువుకు కనీసం 18, వరుడికి 21 ఏళ్లు నిండి, దంపతులిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలి. ఈ పథకం కింద లబ్ది పొందేందుకు వివాహము అయిన ఒక సంవత్సరములోపు దరఖాస్తు చేసుకోవాలి, అవసరమయిన ధృవీకరణ పత్రాలతో తెలంగాణ ఈ-పాస్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి జె. జయంతి, మహిళ, శిశు, దివ్యా%శీ%గులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ సింబల్స్, ట్రాఫిక్ వైలేషన్ వల్ల వచ్చే సమస్యలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి వాటిపై అవగాహన కల్పించి విద్యార్థులను ప్రత్యక్షంగా విధుల్లో భాగంగా చేస్తూ ట్రాఫిక్ పై అవగాహన కల్పించినారు.

## వేములవాడలో సెక్షన్ 144 అమలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో భద్రతా చర్యల భాగంగా పోలీస్ శాఖ కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. బ్రిడ్జి నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు కూల్చివేతల కార్యక్రమాన్ని శాంతియుతంగా, అడ్డంకులు లేకుండా చేపట్టేందుకు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163(3), సెక్షన్ 144 క్రైమ్ పీసీ అమలులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు జూన్ 16, 2025 ఉదయం 6 గంటల నుంచి కూల్చివేతల పనులు పూర్తయ్యే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కూల్చివేతల ప్రాంతమైన ఆలయ ప్రాంగణం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడటం పూర్తిగా నిషేధించబడినట్లు పేర్కొన్నారు. అధికారుల సూచన మేరకు ప్రజలు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.



## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 8 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



పట్లోళ్ల నాగలక్ష్మి గ్రామ పంచాయతీ కార్యదర్శి, బుధేరా గ్రామ పంచాయతీ, మునిపల్లి మండలం, సంగారెడ్డి జిల్లా. వాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్‌ను ఏర్పాటు చేయడానికి మరియు ఫిర్యాదుదారుడి ఓపెన్ ప్లాట్‌కు కొత్త ఇంటి నంబర్‌ను కేటాయించడానికి అనుమతి ఇచ్చినందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ. 8,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరించినప్పుడు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# అట్టహాసంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం

**అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా..**
**ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది...**
**ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి...**
**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరికి ఒక నయా పైసా ఇవ్వొద్దు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వాళ్ళను జైలుకు పంపిస్తా...**
**నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నాలుగు విడతలలో 5లక్షలు రూపాయలు జమ అవుతాయి...**
**అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం...**
**పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం కావాలి. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి...**



హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా నేడు హాసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట, సీతానాగారం, నాగారం, సుధనపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లె, హరిచంద్రనాయక్ తండా, బైరానపల్లి గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు బట్టలు పెట్టి ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గం లో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 12వేల పైగా మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు ఎవరికి ఒక న్యాయ పైసా ఇవ్వదు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వాళ్ళ జైలుకు పంపిస్తా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, యూత్ కాంగ్రెస్ నాయకులు గొర్రె దేవేందర్, జట్టీ యుగేందర్, సౌరం చరణ్, నితిన్ రెడ్డి, పలుగ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, ఎపిఓ విజయ లక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, ప్రశాంతి, రవీందర్, హరిత, కల్పనా, హేమ, చిర్ర సుమలత విజయ్ కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలకు ఆకారం

ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ లోని లష్కర్ సింగారంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. అర్హులైన లబ్దిదారుల ఇళ్లకు పూజ కార్యక్రమం చేసి, పనులను ప్రారంభించారు. నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని.ఎన్నో ఏళ్లుగా అద్దె గృహాల్లో ఉంటున్న మాకు సొంత ఇల్లు సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపి తమ కృతజ్ఞత చాటుకోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయడం మా లక్ష్యమని,ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. గతంలో ఎన్నో వాగ్దానాలు చేశారుగానీ, అమలు చేయలేదు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన సంక్షేమ పాలన అమలవుతోంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాల అమలుకు ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లను మంజూరు చేసి ప్రతి అర్హుడికి ఇళ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.53వ డివిజన్ పేదలు అధికంగా ఉన్నారని కేటించిన వాటికంటే అధిక ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు చేశారని తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాబాయ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్, రహీమున్నీసా నాయకులు ఎర్ర మహేందర్, మట్టెడ అనిల్ కుమార్, శ్యామ్, రేణికుంట ప్రవీణ్, సత్తార్, కాసిం, ఎర్ర చందు ,రజిత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు ఇంటి స్థల పత్రాలు వెంటనే అందజేయాలి : కన్నల్లి కృష్ణప్ప





కోలార్ (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :

కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లాలోని ఖాద్రీపూర్ గ్రామంలోని సవరమ్మ లేఅవుట్ మరియు నిసార్ నగర్ నివాసితులకు ఇంటి స్థల పత్రాలు జారీ చేయమని మంత్రికి మనవిపత్రం సమర్పించారు. బీమా సంఘటనగా మహా కూటమి మరియు, కర్ణాటక సామరస్య కమిటీ (రి) రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప నేతృత్వంలో జమీర్ అహ్మద్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ కోలార్ జిల్లాలోని ఖాద్రీపూర్ గ్రామంలోని సవరమ్మ లేఅవుట్ మరియు నిసార్ నగర్ నివాసితులు దాదాపు 45-50 సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న నివాసితులకు ఇంటి స్థల పత్రాలను జారీ చేయలేదు. ఈ విషయంపై తాలూకా పరిపాలన మరియు జిల్లా యంత్రాంగం చూస్తూ ఊరుకన్నారు. జిల్లా యంత్రాంగం అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. ఈ విషయాన్ని మేము మంత్రి ప్రియాంక ఖర్గే దృష్టికి తీసుకు వెళ్ళాము. అందువల్ల, కోలార్ జిల్లాలోని ఖాద్రీపూర్ గ్రామ నివాసితులకు మరియు నిసార్ నగర్ నివాసితులకు విద్యుత్ లేదు, నీటి వ్యవస్థ లేదు మరియు ఇంటి స్థల పత్రాలు లేదు. దీని కారణంగా, వారు ఈ ప్రాథమిక సౌకర్యాలన్నింటినీ కోల్పోతున్నారు. మేము, కర్ణాటక సమన్వయ కమిటీ మరియు దళిత సంఘటన మహా కూటమి కూడా చాలాసార్లు నిరంతర పోరాటాలు చేశాము. కాబట్టి, దయచేసి పైన పేర్కొన్న విషయాన్ని గమనించి కోలార్ జిల్లాలోని ఖాద్రీపూర్ గ్రామంలోని సవరమ్మ లేఅవుట్ నివాసితులకు మరియు నిసార్ నగర్లో నివసిస్తున్న నివాసితులకు ఇంటి స్థల పత్రాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గంగన్న, మారి, కోలార్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్, మహిళా అధ్యక్షురాలు నాగమణి, ఉమారాణి మరియు నిర్వాసితులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు భరించలేక నీటి సంపులో పడి వివాహిత మృతి

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి కమలాపూర్ మండల కేంద్రంలో దార్ల రేణు శ్రీ తన ఇంటి ముందు గల నీటి సంపులో పడి మరణించిన విషయం పై తండ్రి కుక్కల భద్రయ్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా మృతురాలు రేణు శ్రీ,తన భర్త దార్ల ఉదయ్, అత్తమామలు దార్ల కోమల, దార్ల ఐలయ్యలు బాధితురాలు దార్ల రేణుశ్రీ ని పిల్లలు పుట్టడం లేదని వేధింపులకు గురి చేయగా అట్టి వేధింపులు భరించలేక మృతురాలు తన అత్తగారింట్లోని ఆవరణలో గల నీటి సంపులో పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, ఇట్టి సంఘటనలోని దార్ల రేణుశ్రీ మృతికి కారణమైన నిందితులు అయినా బాధితురాలి భర్త ఉదయ్ అత్తమామలు కోమల, ఐలయ్యలను సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ తెలిపారు.

## జిల్లా నూతన కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూడా చైర్మన్‌లు



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ జిల్లా పాలనాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ స్నేహ శబరీష్ ను సోమవారం వరంగల్ వెస్ట్ శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి మరియు కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి పూల మొక్కను జ్ఞాపికను అందజేశారు.

## నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన టీఎన్జీవో నేతలు



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ షబరీష్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీఓ నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వి, మెహబూబ్, అజీమ్, రమేష్, ఫాతిమా, సురేఖ, నాగరాణి గ్రేస్, చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్, సాయి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



జిల్లా పాలనాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్పేయి సోమవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖను మర్యాదపూర్వకంగా రహదారులు, భవనముల శాఖ విశ్రాంతి భవనంలో కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం వారు జిల్లా అభివృద్ధికి సంబంధించిన విషయాలపై కొద్దిసేపు చర్చించారు.

## చిలకలూరిపేట మున్సిపాలిటీలో అక్రమాలు

**విచారణ జరపాలని కోరిన ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు**

నరసరావుపేట,జూన్16(జై భీమ్ న్యూస్) :

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మున్సిపాలిటీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని ప్రభుత్వాన్ని తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఆయన లేఖ రాశారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ. 34.34లక్షల కుంభకోణం జరిగినట్లు ఎంపీ ఆరోపించారు. ఇప్పటికే 11 మంది సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అక్రమాలపై సమగ్ర విచారణ జరిపితే అసలు దోషులెవరో తెలుస్తుందన్నారు. ఈ మేరకు లేఖలో మంత్రిని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# లాభ సాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి






**సీఎం రేవంత్ రెడ్డి**
**సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం**
**9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ**
**రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు**
**రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికు ప్రణాళికలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ... దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో ఏం జరుగుతుంది

**గత ఎనిమిది సంవత్సరాలుగా ఇంచార్జీ పాలనా**
**పర్మినెంట్ ఉద్యోగులను పక్కనపెట్టి ప్రైవేట్ ఉద్యోగులకు కీలక బాధ్యతలు**
**ఆలయ ప్రసాదం ఇంచార్జీగా ఎన్ఎంఆర్ ఉద్యోగి,ఆలయ గదుల ఇంచార్జీగా ఏజెన్సీ వాళ్ళను పెట్టడం వెనుక అంతర్యం ఏమిటి?**
**అసలు పైసలు ఎవరి చేతికి పోతున్నాయి?**
**అటెండర్ ను ఏజెన్సీ వాచ్ మెన్ ను డ్రైవర్లుగా మార్చిన అధికారులు**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా వెలుగొందుతున్న క్షేత్రం అయినవోలు మల్లన్న ఆలయం ఇక్కడ గుల్ల కేతమ్మ బలిజ మేడలమ్మ సమేతంగా కొలువైన మల్లికార్జున స్వామి రూపం ఎంతో అపురూపం కాకతీయుల శిల్ప కళాశాతూర్యం నుంచి స్వామికి జరిగే ఉత్సవాల వరకు ఇక్కడ ప్రతిదీ ప్రత్యేకమే. ఇంతటి గొప్ప ఆలయాన్ని ఉన్నతాధికారులు సందర్శించడం లేదు సంక్రాంతి ముందు వస్తారు పోతారు కానీ తర్వాత ఎప్పుడు ఆలయాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. మల్లన్న ఆలయం పై నిర్లక్ష్యం ఎందుకని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాంటి ఆలయాన్ని దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. దాదాపుగా ఎనిమిది సంవత్సరాల నుండి ఇంచార్జ్ ఈవో కొనసాగుతున్నాడు. మల్లన్న ఆలయానికి గ్రేడ్ 1 ఈవోను కేటాయించాలి. ఆలయనికి లడ్డు ప్రసాదం ఎక్కువ ఆదాయాన్ని ఇస్తుంది.పర్మినెంట్ ఉద్యోగులను పక్కనపెట్టి ప్రైవేట్ ఉద్యోగులకు కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని ఆలయ ఉద్యోగులు మండిపడుతున్నారు.ఆలయ ప్రధాన ఆదాయమైన లడ్డు ప్రసాదన్ని ఒక ఎన్ఎంఆర్ ఉద్యోగికి ఇవ్వడం లో అంతర్యం ఏమిటో అసలు ఆ పైసలు ఎటు పోతున్నాయో లెక్కలు లేవని ఆలయ వర్గాలు చెవులు కోరుకుంటున్నారు. ఏజెన్సీ నైట్ వాచ్ మెన్లకు గదుల ఇంచార్జి ఇచ్చి వారిని సుఖపెడుతూ అధికారులు వారిని ప్రైవేట్ డ్రైవర్లు గా మార్చుకొని ఈ మధ్యకాలంలో తీర్థ యాత్రలకు తీసుకెళ్లారని సిబ్బంది గుసగుస లాడుతున్నారు. మల్లన్న ఆలయంలో ఇంత జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు బహటంగానే చెప్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు సరైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమంను ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. రైతునేస్తం ద్వారా రైతులకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాలకు చెందిన 1500మంది రైతులు హాజరయ్యారు.

## ఆర్ఎంఓను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు రామ్ చందర్ రావు



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ ఆర్ఎంఓ శశి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరపు రామచందర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వృత్తిలో పేదలకు వైద్యం అందించాలనే తపనతో వరంగల్ ఎంజీఎంలో విధులను నిర్వర్తించడానికి బాధ్యతలను చేపట్టిన శశి కుమార్ కి ఎంజీఎంలో పలుసమస్యల గురించి వివరించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఆర్ఎంఓ శశికుమార్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధ్యక్షుడు విద్యాసాగర్ కాందారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో 40 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) అద్వర్యంలో 40 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్సేస్, ఇంగ్లీష్ విభాగ సెమినార్ హాల్ లో సోమవారం నుంచి ప్రారంబించినట్టు సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు, ప్రతి రోజు సాయంత్రం 4.30 నిమిషాల నుంచి 6.00 గంటల మధ్య తరగతులు నిర్వహణ జరుగుతుంది అని, ఇంగ్లీష్ బాషా నైపుణ్యాలతో పాటు, ఇతర నైపుణ్యాల పై బోధనా ఉంటుంది అని ఆమె తెలిపారు, ఆసక్తి ఉన్న విద్యార్థులు తరగతులు హాజరు కావచ్చు అని వెల్లడించారు.

# నేటినుంచే రైతుభరోసా అందచేత






**రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ**
**ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు**
**సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**

**హైదరాబాద్,జూన్16(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

**జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్**
**మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు**

**ములుగు,జూన్16(జై భీమ్ న్యూస్):**

స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

## జైలు నుంచి కొమ్మినేని విడుదల

**గుంటూరు,జూన్16(జై భీమ్ న్యూస్):**

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు జైలు నుంచి విడుదలయ్యారు. గుంటూరు జైలు నుంచి సోమవారం సాయంత్రం ఆయన విడుదలయ్యారు. సాక్షి ఛానెల్ డిబేట్‌లో అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అక్రమ కేసు బనాయించిన గుంటూరు తుళ్లూరు పోలీసులు.. కొమ్మినేనిని అరెస్టు చేశారు. అయితే ఈ అరెస్టుపై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలంటూ బెయిల్ మంజూరు చేసింది. కాగా, కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమమంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ పీకే మిశ్రా, జస్టిన్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం గత శుక్రవారం విచారణ జరిపింది. 'టీవీ డిబేట్‌లో నవ్వినంత మాత్రాన అరెస్ట్ చేస్తారా?. అలాగైతే కేసుల విచారణ సందర్భంగా మేమూ నవ్వుతుంటాం. వాక్ స్వాతంత్రాన్ని రక్షించాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఏం సంబంధం?. ఆయన్ని వెంటనే విడుదల చేయండి' అని స్పష్టం చేసిన ద్విసభ్య ధర్మాసనం.. బెయిల్‌ను మంజూరు చేసింది.

## ఎమ్మెల్స్‌లో అమలాపురం అమ్మాయి టాపర్

**అమలాపురం,జూన్16(జై భీమ్ న్యూస్)**

అమెరికా వాషింగ్టన్ విశ్వ విద్యాలయానికి చెందిన ఫాస్టర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి అమలాపురం అమ్మాయి చావలి శ్రీకావ్య ఎమ్మెస్ డిగ్రీలో టాపర్‌గా నిలిచింది. ఆమె కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ మనమరాలు. అమెరికాలోని ఆ స్కూల్‌లో శనివారం జరిగిన కాన్వగేషన్‌లో శ్రీకావ్యకు ఎమ్మెస్ డిగ్రీతోపాటు మాస్టర్ ఆఫ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ డిగ్రీ ప్రదానం చేశారు. శ్రీకావ్య ఇప్పటికే వివిధ దేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్స్ చేసింది. హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి ఎంటెక్, స్వీడన్ ÷–లబెకింజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి టెలీ కమ్యూనికేషన్స్ సిస్టమ్‌లో ఎమ్మెస్ డిగ్రీ చేసింది. కోచ్ కోడ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ నుంచి ఎంబీఏ చేసింది. ఈ ఇనిస్టిట్యూట్‌లో శ్రీకావ్య ఆటోమేషన్ ఆఫ్ క్లౌడ్ హోస్టెడ్ అప్లికేషన్స్ అనే పరిశోధనా పత్రాన్ని సమర్పించింది. ఈమె స్పోర్ట్స్‌లో కూడా విజేతే. జాతీయ స్థాయి ఎయిర్ రైఫిల్ షూటర్‌గా, తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిల భారత పది మీటర్ల మహిళా షూటింగ్ చాంపియన్ షిప్ గెలుచుకుంది.

## అరకొర ఫీజు రియంబర్స్‌మెంట్

**విద్యార్థుల జీవితాలతో చెలగాటం**
**మండిపడ్డ వైకాపా విద్యార్థి నేత రవిచంద్ర**

**అమరావతి,జూన్16(జై భీమ్ న్యూస్):**

గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, ఈ ఏడాది కూడా అరకొర నిధులు ప్రకటించిన టీడీపీ కూటమి ప్రభుత్వం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయకుండా, వారి జీవితాలతో ఆడుకుంటోందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర ఆక్షేపించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎ.రవిచంద్ర హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు: విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటోంది. ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు జమ చేయలేదు. ఫీజు చెల్లించకపోవడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీ ఇవ్వకుండా వేధిస్తున్నాయి. మరోవైపు దీనిపై ఇప్పటికే సమావేశమైన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. ఇందులో అధికార పార్టీ నాయకులకు చెందిన కాలేజీలు కూడా ఉన్నాయి. విద్యార్థుల తరఫున చెల్లించాల్సిన ఫీజుకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్, ఆ మాట నిలబెట్టుకోకుండా.. ఏడాది పాలన ఘనతలంటూ డప్పుకొట్టుకోవడం దారుణం. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల కాలంలో అమలు చేసిన విద్యా సంస్కరణలను ఏడాదిలోనే నాశనం చేశారు. విద్యార్థులకు విద్యాదీవెన కిట్లు కూడా సకాలంలో అందని పరిస్థితి నెలకొంది. పరీక్షలు కూడా విజయవంతంగా నిర్వహించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీల భూములపై కన్నేసి కాజేయడానికి టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు. పిల్లల చదువులను ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం లేదు. విద్యార్థుల బకాయిలు రూ.6,400 కోట్లు: 2024 ఏప్రిల్ నుంచి 2025 జూన్ 16 నాటికి ఆరు త్రైమాసికాలకు సంబంధించి విద్యార్థులకు ప్రభుత్వం రూ.6,400 కోట్లు బకాయి పడింది. అందులో రూ.4,200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కాగా, రూ.2,200 కోట్లు స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయి. ఈ మొత్తం ఎప్పటిలోపు చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. ఫీజు బకాయిలు ఎప్పటికప్పుడు విడుదల చేయని కారణంగా పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేయాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు విద్యార్థులు ఫీజులు కట్టుకోవడం కోసం కూలీ పనులకు వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక క్వార్టర్లీ ఫీజు చెల్లింపు విధానాన్ని రద్దు చేసి హాఫ్ ఇయర్లీ విధానం తీసుకొచ్చారు. తల్లుల ఖాతాల్లో కాకుండా నేరుగా కాలేజీల ఖాతాల్లోనే విద్యార్థుల ఫీజులు జమ చేస్తామని చెప్పారు. రెండుసార్లు గడువు పూర్తయినా విద్యార్థుల తరఫున ప్రభుత్వం ఫీజులు జమ చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయి. పరీక్షలప్పుడు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టాయి. విద్యార్థుల తల్లిదండ్రులతో అంగీకార పత్రాలు రాయించుకుని వారిని పరీక్షలకు పంపించిన దుస్థితికి రాష్ట్ర విద్యావ్యవస్థను తీసుకెళ్లారు. అబద్ధాలు చెబుతున్న ప్రభుత్వం: రెండు క్వార్టర్ల ఫీజు చెల్లించామని ఈ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది. వాస్తవానికి ఏడాది కాలంలో కేవలం ఒకటిన్నర క్వార్టర్ ఫీజును మాత్రమే జమ చేసింది. ఒక క్వార్టర్ పూర్తిగా ఇచ్చి ఇంకో క్వార్టర్ సగం మాత్రమే చెల్లించి రూ.300 కోట్లు పెండింగ్ పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఏటా రూ.2,800 కోట్లు, స్కాలర్‌షిప్ కింద మరో రూ.1,100 కోట్లు.. అలా ఏటా మొత్తం రూ.3,900 కోట్ల చొప్పున రెండేళ్లకు కలిపి రూ.7800 కోట్లు చెల్లించాలి. కానీ కూటమి ప్రభుత్వం ఒకటిన్నర క్వార్టర్ ఫీజు మాత్రమే చెల్లించి రూ.6400 కోట్లు పెండింగ్ పెట్టింది. ఈ ఏడాది బ్జడెట్‌లో అరకొరగా రూ.2,600 కోట్ల కేటాయింపు చూపినా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా విద్యార్థుల చదువులను గాలికొదిలేసింది.

## 30 లక్షల మంది తల్లులకు వందనం ఎగవేత

**సంక్షేమ పతకాలకు కూటమి సర్కార్ తూట్లు**
**జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం**
**పుస్తకావిష్కరిణలో మల్లాది విష్ణు విమర్శలు**

**విజయవాడ,జూన్16(జై భీమ్ న్యూస్):**

చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ విఛ్చిన్నం అయిపోయింది. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, వైఎస్సార్ కార్పొరేటర్ విజయవాడలో జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాలనుఈ పుస్తకంలో వివరించాము. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారు. చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారు. వైజాగ్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ లేరని విద్యార్థులు ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయి. చంద్రబాబు 17 వందల కోట్లు పెట్టిన బకాయిలను వైఎస్ జగన్ తీర్చారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దారుణం. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని అందరు చదవాలి. కరెంటు చార్జీల పేరుతో చంద్రబాబు రూ.15 వేల కోట్లు వసూలు చేస్తున్నారు. బుడమేరుతో ముంపు గురైన ప్రజలకు న్యాయం చేసిన పరిస్థితి లేదు. శాతవాహన కళాశాల ను కబ్జాకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హిందూ దేవాలయాల మీద తెలుగుదేశం పార్టీకి సంబంధించి వారు దాడి చేస్తున్నారు. సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చింది. లోకేష్ మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. తల్లికి వందనంలో 87 లక్షల మంది తల్లులకు ఇవ్వాలని లెక్కలు ఉన్నాయి. లోకేష్ తనకు తానే సవాల్ విసురుకుంటున్నాడు' అని అన్నారు. డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే హేళనగా మాట్లాడారు. మీరెందుకు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగలు జమ చేయడం లేదు. చంద్రబాబు ఎవరికీ మంచి చేసిన విధానం లేదు. చంద్రబాబు మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. వైఎస్ జగన్ స్కూల్ డెవలప్మెంట్ కోసం డబ్బులు కేటాయిస్తే హేళన చేశారు. మీరు.. 13 వేలు తల్లులు ఖాతాలో వేసి మోసం చేశారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. చదువుకునే విద్యార్థులు, రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశాడు' అని తెలిపారు.


## ట్రంప్‌ను అంతమొందించే కుట్ర

**ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు**

**జెరూసలెంజూన్16(జై భీమ్ న్యూస్):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందిం చడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు. ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు. తమ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంతవరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమి, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా



# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.



# డబుల్ డోస్ వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత





ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సాగుతుంది మీకలాగా అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. వయస్సుకు సంధం లేకుండా చాలా మంది వారి ఫొటోలకు లైక్‌లు కొడుతూ మీరిలాగే కలకాలం హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నారు.

# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్

టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.





# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.